



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు 04


### దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి,

## నిందితుడిని అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం

**- సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

రామకృష్ణాపూర్, ఆగస్ట్ 10, సూర్య మేజర్ న్యూస్

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దరగడి లో దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం చేసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన – ప్రజలు అప్రమత్తంగా ఉండాలని




ఏసీపీ పిలుపు వివరాల్లోకి వెళితే..! రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన ఒక దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీ శుక్రవారం రాత్రి రామకృష్ణాపూర్‌లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు ఉదయం 03:00 గంటలకు లేచి




చూసేసరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబార్ కిషోర్ ఝా, ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్,లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా,దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు ఆదివారం అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు.

మిగితా. 2 లో

### సింగరేణిలో నూతన గనులు, ఉద్యోగాలు

## తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి, ఆగస్టు 10, సూర్య మేజర్ న్యూస్.**

నూతన బొగ్గు గనుల టెండర్ లో సింగరేణి సంస్థ పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తుందని, సింగరేణి సంస్థలో కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చి స్థానికులకే అవకాశాలు కల్పించేవిధంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల పురోగతిపై చెన్నూరు నియోజక వర్గ పంచాయతీ రాజ్, మున్సిపల్, రెవిన్యూ అధికారులతో ఆదివారం మందమర్రి పట్టణంలోని బి1 కార్యాలయంలో కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం



విలేకరులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదని, విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేశామని, నియోజకవర్గంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల తీసుకువచ్చామని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 70 శాతం అడ్మిషన్లు పెరిగాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎం మిషన్లు హ్యాక్ అవుతున్నాయని, దేశంలో ఎన్నికల సరళినీ ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో కొనసాగించాలని ఎన్నిల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే బిజెపి తప్పు పడుతుందని, బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని, రాహుల్ గాంధీ మీడియా ముందు ప్రవేశపెట్టారని, ( మిగితా..2 లో )

## సైబర్ నేరాలపై

### అప్రమత్తంగా ఉండాలి

**- తెలియని వారికి ఓటిపి లు తెలియజేయవద్దు - సైబర్ మోసాలపై బాధితులు వెంటనే 1930 పిర్యాదు చేయాలి - సైబర్ నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది - ఈవారం జిల్లాలో 21 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదు - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరాల పట్ల అవగాహన మరియు అప్రమత్తత నే ఆయుధంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రస్తుత సమాజం అభివృద్ధి చెందినది డిజిటల్ ట్రాన్సాక్షన్స్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినది దానికి తగ్గట్టుగా ప్రజలు నూతన సాంకేతిక పరిజ్ఞానం పనిచేసే విధానాన్ని నేర్చుకొని వినియోగించే పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు. అనవసరంగా తెలియని వారికి ఓటిపి నంబర్లు తెలియజేయకూడదని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ ల నందు సోషల్ మీడియా నందు తెలియని లింకులను మొబైల్ అప్లికేషన్లను మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్




జరిగి మోసపోయామని గ్రహించిన వెంటనే గంట వ్యవధిలో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 నందు ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ హవర్ అనగా గంటలోపు ఫిర్యాదు చేస్తే బాధితులు పోగొట్టుకున్నటువంటి డబ్బులను ఎక్కువ శాతం డబ్బులను తిరిగి రాబట్టే అవకాశం ఉన్నందున గంటలోపు ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నందు ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో చలామణి అవుతున్న నేరాలు సోషల్ మీడియాలో బిజినెస్ ఆఫర్లు అంటూ, సోషల్ మీడియాలో స్టాక్ మార్కెట్ ఫ్రాడ్లు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలి అనే ఆలోచనతో యువత మోసపోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతనే లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ఆన్లైన్లో వర్క్ ఫ్రం హోం అంటూ నూతన పద్ధతులను వినియోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అప్రమత్తతతో ఉంటూ కష్టపడి చదివి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలను సంపాదించి లేదా ఆధునిక పద్ధతిలో వ్యాపారం, వ్యవసాయం నిర్వహిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని

### ఐదుగురికి స్వల్ప గాయాలు

**సారంగాపూర్,ఆగస్టు 11,సూర్య మేజర్ న్యూస్**



రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని ఐదుగురికి స్వల్ప గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.మండలంలోని చించోలి (బి ) గ్రామ శివారులో అదిలాబాద్ నుండి నిర్మల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ముందుగా వెళుతున్న బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం



సంభవించినట్లు తెలిపారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కాంతబాయి,లక్ష్మణ్ చందా కు చెందిన తోకల సునీత,ఆశీన్, ఆదిలాబాద్ కు చెందిన కార్తీక్ గౌడ్, ఉట్నూర్ కు చెందిన ఇందిరా,లకు గాయాలైనట్లు ఆయన వెల్లడించారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ సిందే అజయ్ పైన కేసు నమోదు చేసినట్లు అయన తెలిపారు.

## రైతు బీమా నమోదు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

2025–26 సంవత్సరానికి అర్హులైన కొత్త రైతులు రైతు బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక



ప్రకటనలో తెలిపారు. రైతుల మునుపటి డేటాను ఈ నెల 12లోపు అధికారులు పునరుద్ధరిస్తారని, కొత్త నమోదు గడువు 13తో ముగుస్తుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని రైతులు గమనించి, గడువులోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఆదివాసీలకు

### కౌన్సిలింగ్ చేసిన అధికారులు



2లో

సూర్య
www.suryaa.com
సోమవారం 11 ఆగస్టు 2025

# లాభాల ప్రకటనపై ప్రాతినిధ్య సంఘం, యాజమాన్యం మౌనమేలా

## - విమర్శించడం కాదు.. మీ బాధ్యతను గుర్తు చేస్తున్నాం..సిఐటియు నాయకులు

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**

ఆర్థిక సంవత్సరం ముగిసి, ఆగస్టు వచ్చినప్పటికీ సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించకుండా మిన్నకుంటున్న యాజమాన్య మౌనం సరికాదని, ఈ విషయంలో గుర్తింపు సంఘం వైఖరి సరైనది కాదని వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన మందమరి ఏరియా ముఖ్య కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో రక్షణతో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ తాము గతంలో జూలైలో ఇప్పిచ్చామని గొప్పలు చెప్పే నేటి నాయకులు ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉన్న యాజమాన్యాంపై ఒత్తిడి తేకుండా మిన్నకుండడం వెనక ఆంతర్యమేమిటో చెప్పాలని, గత సంవత్సరం లాభాలు ప్రకటించిన తీరుపై కార్మికులు గుర్రుగా ఉన్నారని, ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, క్రింది స్థాయి గెలిచిన సంఘం నాయకులు కార్మికులకు ఏమి చెప్పాలో తెలియక సతమవుతున్నారన్న సంగతి తెలుసుకోవాలన్నారు.




ఇటీవల గుర్తింపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలిసి స్ట్రక్చర్ సమావేశాలపై సర్కులర్లు ఇవ్వమని అడిగామంటున్నారే తప్ప లాభాలపై ప్రకటన చేయక పోవడం సరికాదన్నారు. ప్రతిపక్షాలుగా సేఫ్టీ కమిటీలపై ప్రశ్నిస్తే యువతకు ప్రాధాన్యం ఇవ్వద్దంటున్నారంటూ తప్పుడు మాటలు మాట్లాడే నాయకులు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎందుకు యువతకు ప్రాధాన్యత కల్పించలేకపోయారో చెప్పాలని, సేఫ్టీ కమిటీలలో అనుభవజ్ఞులు ఉన్నప్పుడే వారి అనుభవంతో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యానికి సూచనలు ఇచ్చే అవకాశం ఉన్నదన్న సంగతి తెలుసుకోవాలన్నారు. గతంలో గుడి పేరు మీద చందాలు రికవరీ చేసుకున్న చరిత్ర మీకు ఉన్నదనీ, మమ్మల్ని కార్మికులు స్వచ్ఛంగా ఆదరిస్తారని, ఏరియాలో సిఐటియు ఎదుగుదలను ఓర్వలేక చేసే నాయకులు తమ వెనుక ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలని ఇతవు పలికారు. ప్రతిపక్షాలుగా మీరు ఇచ్చిన ఎన్నికల హామీలను ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే మీపై ఒత్తిడి తెస్తామని అందులో భాగంగానే ఇటీవల కమిటీల పై ఒత్తిడి చేస్తే తప్పని పరిస్థితుల్లో యాజమాన్యాన్ని మీరు అడిగిన సంగతి గుర్తుంచుకోవాలని, సంవత్సరంన్నర గడిచిన ఇప్పటికి మేనిఫెస్టో హామీలు అమలు చేయలేక పోతున్నారన్నారు. స్వయానా మీ అధ్యక్షులు బాట బూట్లు విషయం మాటలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు వేరే కంపెనీ బూట్లు ఇస్తున్న పట్టించుకోవడంలేదని, నాణ్యమైన రక్షణ పరికరాలు కావాలని అడుగుతున్నామని ఇంకెంతకాలం గడుపుతారని అన్నారు. బూర్జువ యూనియన్ల వలె కాకుండా వామపక్ష యూనియన్ గా కార్మిక సమస్యలపై నిక్కచ్చిగా యాజమాన్యంతో పోరాడాలని ఓడిన సంఘాలను విమర్శించడం కాదన్న సంగతి గుర్తు ఎరగాలని, కార్మికుల్లో మీ ప్రభావం తగ్గుతున్నదని, తోటి సోదర సంఘంగా మీ బాధ్యతను ఎల్లవేళలా గుర్తు చేస్తూ మీ చేత పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, వివిధ గనుల ముఖ్య నాయకులు జడల ప్రవీణ్, ఆగిడి రాజ్ కుమార్, నాగవెల్లి శ్రీధర్, ధనిశెట్టి సురేష్, బద్రి ఆదర్శ్, లింగాల రమేష్, మాహమ్మద్ తాజుద్దీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం

## సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**మొదటి పేజీ తరువాయి...**

పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా,పోలీస్ బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నాయి. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.విచారణలో నిందితుడు ఈనెల 8 వ తేదీ శుక్రవారం పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు. నేరస్తుడి వివరాలు పేరు జాడి సురేష్ (28) తండ్రి పేరు బావుజీ రాజీవ్ నగర్, మంచిర్యాల పూర్వ నేర చరిత్ర నిందితుడిపై గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది.నేరాల నియంత్రణలో,నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయి. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇది మీ భద్రతకే కాక, సమాజ భద్రతకు కూడా దోహదపడుతుంది. సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయి, నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయి. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలి" అని ఆయన ప్రజలను కోరారు. కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, పోలీస్ సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్,మరియు సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్‌లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యకర్తలు ముందుండాలి - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

సాత్నాల మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయన సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలకు వేదికగా నూతనంగా ఏర్పడిన మండలంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఎలా ఆదరించారు అలాగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా పార్టీని ఆదరించాలని కోరారు. కార్యకర్తలు కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి అశోక్ రెడ్డి అస్తక్ సుభాష్. పోతారాజు రమేష్. సురేష్. పంద్ర రాము. రాథోడ్ రోహిదాస్. కుంచాల మహేందర్. సంతోష్.దొడ అశోక్. తిరుపతి. రేణుక బాయి. అంబరావ్. వెంకటి. రాము. సంతోష్. వసంత్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు కౌన్సిలింగ్ చేసిన అధికారులు

**జన్నారం, ఆగస్ట్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ పరిధిలోగల పాలగోరి ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఆదివాసీలతో ఆదివారం పోలీసులు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు మూకుమ్మడిగా వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని పోడు వ్యవసాయం కోసం చెట్లు నరకడం చట్టరీత్యా నేరం అవుతుందని, ఏ సమస్య ఉన్న చట్ట పరిధిలో పనిచేసుకుంటే మంచిదని లక్షట్టిపేట సీఐ రమణమూర్తి అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి తాము ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నామని, కొన్ని కారణాలవల్ల ఇక్కడ నివాసం ఉండలేకపోయామని ప్రస్తుతం ఇక్కడే జీవనాన్ని కొనసాగిద్దామని నివాసాన్ని ఏర్పరచుకోవడం జరిగిందని, ఆరు నూరైనా ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని ఆదివాసీలు తేల్చి చెప్పినట్లు సమాచారం. అటవీ అధికారులు తమను రకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చావైనా రేవైనా ఇక్కడే ఉంటామని, ఏది ఏమైనా పట్టాలు సాధించుకునే విధంగా పోరాడుతామని అధికారులకు విన్నవించినట్లు తెలిసింది. ఈ విషయంలో పట్టాల మంజూరు కోసం ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేస్తూ తమ గోడును విన్నవించుకుంటామని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ సమస్యను చట్టపరిధిలో పరిష్కరించుకుంటే మంచిదని, ఇబ్బందులు పడవద్దన్నారు. విలువైన టేకు చెట్లను నరికి కేసుల్లో ఇరుక్కుని బాధపడవద్దన్నారు. ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకువస్తే అన్ని కొనాల నుంచి విచారించి సమస్యను పరిష్కరించుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కౌన్సిలింగ్ లో జన్నారం, దండేపల్లి ఎస్సైలు గొల్లపల్లి అనూష, తహిసోద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ భానుచందర్, ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ శ్రీధర చారి, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సింగరేణిలో నూతన గనులు, ఉద్యోగాలు తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## - కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మొదటి పేజీ తరువాయి..**

ఎలక్షన్ కు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని రాహుల్ గాంధీ కోరితే ఎలక్షన్ కమిషన్ డేటా డిలీట్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా బ్యాలెట్ పద్ధతి నీ ప్రవేశ పెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నామని, చెన్నూరులో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, అలాగే నియోజక వర్గ ప్రజలకు త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు 100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా, భూదందాలకు చెక్ పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. లక్ష కోట్ల తో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్ లకే పరిమితమైందని, కానీ అవే లక్ష కోట్లతో తెలంగాణలోని నిరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చేవని, కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టిందని ఆరోపించారు.

# రామ్ మందిని సందర్శించిన రాజ్ గోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్

**గుడిహత్నూర్ , ఆగస్టు 10 సూర్య మేజర్ న్యూస్.**

గుడిహత్నూర్ మండలంలోని ఉమ్మడి గ్రామంలో గల రామ్ మందిని జిల్లా రాజగోండ్ సేవా సమితి అధ్యక్షులు పంద్రం శంకర్ సందర్శించారు. ఆలయ మహారాజు అర్జున్ ఆశీస్సులను అర్జున్ వందరం శంకర్ ను ఆశీర్వదించారు. రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివాసి గ్రామాలలో అర్జున్ మహారాజ్ ఆధ్యాత్మికను పెంపొందించడానికి కృషి చేస్తున్నారని న్యాయవాది పందెం శంకర్ ఈ సందర్భంగా అన్నారు. పత్రం శంకర్ వెంబడి ఆయా గ్రామాల ఆదివాసి నాయకులు గిరిజనులు తదితరులు ఉన్నారు.

# రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

**కాసిపేట, ఆగస్టు 9, సూర్య మేజర్ న్యూస్**

రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్ తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 13 వ తేదీతో ముగుస్తుండడంతో రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూ భారతి పోర్టల్ లో 05- 06- 2025 వరకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చి, 14-08 -1966 నుండి 14-07- 2007 మధ్య జన్మించి 18 నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన రైతులు రైతు బీమా పాలసీ 2025 - 26 వ సంవత్సరంకు అర్హులని తెలిపారు. రైతులే స్వయంగా పచ్చి రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు బీమా దరఖాస్తుకు రైతు బీమా దరఖాస్తు పత్రం జిరాక్స్, రైతు పట్టా పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకురావాలని సూచించారు.

# గాలి వానతో నిరాశ్రయులైన కుటుంబానికి ఎస్ ఐ సహాయం

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

గాలి వానకు ఇంటి పై రేకులు ఎగిరిపోయి నిరాశ్రయలు అయిన కుటుంబానికి రామగుండం పోలీస్ కమిషనరేట్ భీమిని ఎస్ ఐ పి ఎం విజయ్ కుమార్ ఆదివారం సహాయం చే సి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు, భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నతిమ్మాపూర్ గ్రామంలో మొన్న కురిసిన గాలి వానకు కోట శంకరమ్మ భర్త శంకర్ యొక్క ఇంటిపై రేకులు ఎగిరిపోయాయి,దీనితో ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు మరియు బియ్యం వానకు తడిసిపోయి నిరాశ్రాయలు ఆ అయ్యారు, ఇట్టి విషయం తెలుసుకున్న ఎస్ ఐ చిన్నతిమ్మాపూర్ వెళ్లి ఇంటిని సందర్శించి శంకరమ్మ భర్త శంకర్ లకు 25 కేజీల బియ్యం ,తోపాటు నిత్యావసర వస్తువులు మరియు కొంత మేర డబ్బులు ఇచ్చి ఆర్థిక సాయం చేసినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ పి. ప్రవీణ్ కుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

# రక్షాబంధన్ ఉత్సవం

**భైంసా టౌన్,ఆగస్ట్ 10,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణం పులేనగర్ బస్తీలోనీ శ్రీ బ్యాంకెట్ హాల్ నందు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం రక్షాబంధన్ ఉత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా"నేను నీకు రక్ష -నువ్వు నాకు రక్ష- మనమందరం కలిసి దేశానికి రక్ష" అంటూ రక్ష బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వక్త రాజుల వార్ దిగంబర్ రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేశారు.అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ యొక్క శతాబ్ది ఉత్సవాలు,పంచ పరివర్తన గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా.జవహర్,కౌశిక్ వార్ అరవింద్,ఆరెస్సెస్ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

## కవితతో సమావేశమైన హెచ్ఎంఎస్ నాయకులు

**శ్రీరాంపూర్, ఆగష్టు 10, సూర్య మేజర న్యూస్**

హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో ఆమె నివాసంలో ఆదివారం సమావేశం కావడం జరిగింది ఇకనుండి సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కులు ఇన్కమ్ టాక్స్, మెడికల్ బోర్డు పాత పద్ధతిలో కొనసాగించుట కాంట్రాక్టు కార్మికుల మరియు భూ నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాల కల్పించుట కొరకు వీటితోపాటు కార్మిక సమస్యలపై కలిసి పోరాడడానికి నిర్ణయించడం జరిగింది. జాగృతి కార్యకర్తలంతా హెచ్ఎంఎస్ యూనియన్ లో చేరి పనిచేయడానికి అంగీకరించడం జరిగింది. హెచ్ఎంఎస్ యూనియన్ మరియు జాగృతి సంస్థను బలోపేతం చేసి భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి నిర్ణయించడం



జరిగింది. ఈ మేరకు ఒక స్టీరింగ్ కమిటీని నియమించడం జరిగింది. స్టీరింగ్ కమిటీలో హెచ్ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు తిప్పారపు సారయ్య, పత్యం రాజబాబు, శాంతి స్వరూప్ హెచ్ఎంఎస్ యూనియన్ నుండి నియమించబడగా జాగృతి సంస్థ నుండి వెంకటేష్, నవీన్ నేత, రత్నాకర్ రెడ్డిలు లతో స్టీరింగ్ కమిటీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షులు తిప్పారపు సారయ్య, 11 ఏరియాలో వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శుల పొ నగంటి అశోక్ తో పాటు ఏరియా కమిటీల ముఖ్య నాయకులు మరియు జైపూర్ పవర్ ప్లాంట్ సంబంధించి ఎస్ టి పి పి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు విక్రమ్, ప్రదీప్ రెడ్డి మరియు జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అగ్ని వీర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యత్వం

**ఖానాపూర్ ఆగష్టు 10 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో అగ్ని వీర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యత్వ ప్రక్రియ ప్రారంభమైంది.ఆదివారం ఎల్ఆర్ఉపాలి,బత్తుల నారాయణ సభ్యత్వం తీసుకున్నారు.విద్యార్థులలో దేశభక్తిని నింపడానికి ఏర్పాటైన అగ్ని వీర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్లో సభ్యత్వం లభించినందుకు వారు ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ శంకర్ ఉన్నారు.

## సహాయం చేయబోయి కాల్వలో పడి వ్యక్తి మృతి

**సోన్, ఆగష్టు 10 సూర్య మేజర్ న్యూస్:**

సహాయం చేయబోయి సరస్వతి కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సంఘటన న్యూ వెల్మల్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మృతుడు బొడ్డు సుధాకర్(37) వరుసకు అన్న అయినా బొడ్డు పెద్ద లస్మన్నతో చేనులోకి వెళ్ళాడు. సరస్వతి కెనాల్లో అమర్చిన మోటర్ నుండి నీళ్లు వస్తలేవని దానికి తట్టుకున్న చెత్తాచెదారాన్ని తీసివేసే క్రమంలో సుధాకర్ కాలుజారి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ లోని ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఏకగ్రీవం గా నూతన కమిటీ ఎన్నిక

**లక్షెట్టిపేట, ఆగష్టు 10, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులుగా చీకటి తిరుపతి, వైస్ ప్రెసిడెంట్గా శిరవేణి శంకర్, భూత గడ్డ చంద్రయ్య , జనరల్ సెక్రెటరీ గా కంకణాల రాజు, గడ్డం కొమరయ్య, క్యాషియర్గా తొండబోయిన దేవేంద్రుడు విజయ్, ఆర్గనైజ్ సెక్రెటరీగా దండ బోయిన అర్జున్, కంకణాల రాజేశ్వర్, సలహాదారుగా చీకటి కొమురయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బి.ఎమ్.ఎస్.బహిరంగ సభను విజయవంతం చేయండి

**శ్రీరాంపూర్,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని సిసిసి కార్నర్ దగ్గర సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంగ్.(ఏ.బి.కే.ఎం.ఎస్),భారతీయ



మజ్దూర్ సంగ్ (బి.ఎం.ఎస్) కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం 4 గంటలకు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి,బి.ఎం.ఎస్.రాష్ట్రస్థాయి నాయకులు విచ్చేస్తున్నారు.భారతీయ మజ్దూర్ సంగ్ (బి.ఎమ్.ఎస్) అనుబంధ సింగరేణి బొగ్గుగని కార్మికులు అదేవిధంగా మంచిర్యాల పరిసర ప్రాంత సంఘటిత , అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ మజ్దూర్ సంగ్(బి.ఎమ్.ఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంటాల శంకర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ బి.ఏం.ఎస్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంగ్ జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, రత్నాకర్ మహానంద్, సంగెం లక్ష్మణ్, దుర్గం రాజమల్లు, మురుకుంట్ల మధు,లు పాల్గొన్నారు.

## ఆగమ్య గోచరంగా మీసేవ నిర్వాహకుల దుస్థితి

**- మీసేవ నిర్వహణ భారంగా మారడంతో తలలు పట్టుకుంటున్న నిర్వాహకులు - రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవలో 50 శాతానికి పైగా మీ సేవలో 2000 రూపాయల లోపే కమిషన్ - వస్తున్న కమిషన్లతో కరెంటు బిల్లులు రూమ్ రెంట్లు కట్టలేని దుస్థితి - కమిషన్ మరియు సర్వీస్ లను పెంచాలని, కనీస వేతనం లేదా పెన్షన్లను అందించాలని డిమాండ్ చేస్తున్న మీసేవ నిర్వాహకులు**

**సారంగాపూర్,ఆగష్టు 10,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు ఏ పని ఉన్న మొదట గుర్తు వచ్చేది మీసేవ మాత్రమే కానీ వాటిని నిర్వహిస్తున్న నిర్వాహకుల పరిస్థితి మాత్రం రోజురోజుకు దిగజారిపోతుంది. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కమిషన్లను పెంచకపోవడంతో కరెంటు బిల్లు, రూమ్ రెంట్లు, కట్టలేని దుస్థితి నెలకొంది. స్వయం ఉపాధి కొరకు మీ సేవలను నిర్వహిస్తున్న యాజమానులు సరైన గిరాకీలు లేక తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.గ్రామీణ పట్టణ ప్రాంతాలు అని తేడా లేకుండా ఒకప్పుడు నిత్యం రద్దీతో కనిపించే మీ సేవలు పహాని, వన్బి, సర్వీసులను గత ప్రభుత్వం తొలగించడంతో మీ సేవల నిర్వహణ కూడా భారంగా మారిందని, వాపోతున్నారు. ముడి సరుకుల ధరలు




పెరిగాయని ప్రభుత్వం గత కొన్ని నెలల క్రితం మీ సేవలలో లభించే స్టేషనరీ చార్జీలను పెంచగా, కమిషన్లను పెంచడానికి మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వ ఆఫీసులలో లభించే ప్రతి పనిని ప్రజలకు సులభంగా వేగంగా అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 2011లో మీ సేవలను ప్రారంభించారు.అప్పటినుండి అన్ని రకాల ధరలు పెరుగుతున్నప్పటికీ, మీసేవ నిర్వాహకులకు మాత్రం కమిషన్లను పెంచడం లేదు.50 శాతానికి పైగా మీ సేవ లలో నెలవారి కమీషన్ 2000 రూపాయల లోపే వస్తుందంటే వారి దుస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు.ఇటీవల జరిగిన సమావేశాలలో మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా కమిషన్లను పెంచుతామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల కు పైచిలుకు మీ సేవలు ఉన్నాయని,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారాధిలాగా ఉంటున్నప్పటికీ సరైన గుర్తింపు మాత్రం లభించడం లేదని, ప్రభుత్వం కమిషన్లను పెంచకపోవడం, ఇదివరకే మీ సేవలో ఉన్న సర్వీస్ లను పునరుద్ధరించకపోవడంతో కుటుంబ పోషణను నెట్టుకు రావడం భారంగా మారిందని,తమ కుటుంబాలు రోడ్డున పడకుండా, ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని, మీ సేవలలో సర్వీస్ లను పెంచి,కమిషన్లను పెంపొందించాలని, కనీస వేతనం లేదా పెన్షన్ అంశాలపై ఆలోచించాలని మీసేవ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు.




## రిటైర్డ్ ఆర్మీ భవన నిర్మాణం కొరకు పట్టించుకున్న నాధుడే లేడు?

**ఐదు సంవత్సరాల నుండి ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకున్న నాధుడే లేడు? శివ కుమార్**

**కాగజ్నగర్, ఆగష్టు 10, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని సుశాంత్ బర్మన్ విలేజ్ నెంబర్ 2 బెంగాల్ ఇంజనీర్ రెజిమెంట్ లో విజయవంతంగా 22 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవి విరమణ పొంది న సందర్భంగా ఈ రోజు ఆదివారం ఆయనకి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం రిటైర్ ఆర్మీ అసోసియేషన్ లో ఆయన సభ్యత్వం తీసుకున్నారు .ఈ సందర్భంగా ఆర్మీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. శివకుమార్ ఎక్స్ సర్వీస్మెన్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన తర్వాత మా అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. పదవి విరమణ పొందిన ఎక్స్ సర్వీస్మెన్ అందరితో జిల్లా అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఐదు సంవత్సరాలు గడిచిన ప్రభుత్వాలు మారిన అసోసియేషన్ భవనం కోసం ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇంత నిర్లక్ష్య ధోరణితో



అధికారులు, నాయకులు ఎందుకు వ్యవహరిస్తున్నారు? అని ప్రభుత్వ అధికారులని అడిగే నాయకులు లేరు 15 ఆగస్ట్, 26జనవరి త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేసుకుందామన్న ఆఫీస్ లేకపోవడం తో కనీస గౌరవ వందనం చేసుకునే పరిస్థితి లేదని తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏ ప్రభుత్వమైతే తమకు అండగా నిలబడుతుందో ఆ ప్రభుత్వానికి వారి అసోసియేషన్ అన్ని విధాలుగా ముందు ఉంటుందని తెలిపారు జిల్లా లోని పోలీస్ యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని రానున్న రోజుల్లో ఏ అవసరమైన మా అసోసియేషన్ జిల్లా పోలీసు యంత్రంగానికి ఏ అవసరం పడిన ముందు ఉంటామని తెలియజేశారు. ఇటీవల కాలంలో కొంతమంది ఆర్మీ స్టికర్ వేసుకొని నెంబర్ ప్లేట్ లేకుండా ద్విచక్ర వాహనాలను హద్దు అదుపు లేకుండా నడుపుతున్న అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీసులకి విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే దానివల్ల ఆర్మీ అసోసియేషన్ వ్యవస్థ పేరును తప్పు దోవ పట్టించే విధంగా చేసే వ్యక్తులను వదిలిపెట్టద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పియూష్ మండల్, పాపయ్య, విజయ్ కుమార్, నరేందర్ యాదవ్, శివపాద, ముఖేష్ సింగ్, రాబిన్ హల్దర్, నీరజ్, మధుసూదన్, పి దాస్, సుశాంత్ బుర్మాన్, బిద్యూట్ బిస్వాస్, నిర్మల్ బిస్వస్, ప్రధాన కార్యదర్శి సునీల్ మండల్, కార్యనిర్వాహక కార్యదర్శి వినాయక్ చందే, ట్రెజరర్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక యూరియా వినియోగం తగ్గించాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్**

**సోన్, ఆగష్టు 10 సూర్య మేజర్ న్యూస్:**

రైతులు అధిక యూరియా వినియోగాన్ని తగ్గించాలని, అలాగే కొత్త పట్టాదారు పాస్ బుక్కులు వచ్చి, ఇంతవరకు రైతు బీమా




చేసుకొని నిర్మల్ జిల్లాలోని రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 13తో రైతు బీమా దరఖాస్తు ముగుస్తుందని తెలిపారు. బీమాకు దరఖాస్తు చేసుకో దలచిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం , రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని రైతు వేదికలకు రావాలని తెలిపారు. 14 ఆగస్టు 1966 నుండి14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమా కి అర్హులను పేర్కొన్నారు. అనంతరం మండలంలోని న్యూ వెల్మల్ బొప్పారం గ్రామాలలో నానో డీఏ పీ, నానో యూరియా పిచికారి చేసి పండిస్తున్న మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నానో యూరియా, నానో డి ఏ పి వాడాలని రైతులకు సూచించారు. రసాయన ఎ రువులు విపరీతంగా వాడటం వలన భవిష్యత్తులో భూమి నిస్సారంగా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వినోద్ కుమార్, రైతులు , నర్సారెడ్డి, భీమేష్ ,జిలకర వేణు, మోహన్, తదితరులు ఉన్నారు.

## పెళ్లిళ్లకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఆగష్టు 10 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన యాదగిరి గౌడ్ కుమారుని వివాహానికి అదిలాబాదులోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అలాగే తాంసి మండలంలోని మండల నాగపూర్ గ్రామానికి చెందిన కాటిపల్లి వెంకట్ రెడ్డి గారి కుమారుడి వివాహము ఆదిలాబాద్ లోని చిలుకూరు గార్డెన్లో జరిగిన పెళ్లిళ్లకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఆయా గ్రామాల మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ పెళ్లి కార్యక్రమాలు పాల్గొన్నారు.



# బాల్యాన్ని 'నులి'పేస్తుంది





- శక్తిని మింగేసే నులి పురుగు
- 60 శాతం రక్తహీనతకు కారణం
- వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడమే సమస్య
- అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు
- నేడు నులిపురుగుల నివారణ దినోత్సవం
- మండలంలో 10854 మందికి మాత్రలు అందించడమే లక్ష్యం

**లక్షెట్టిపేట, ఆగస్టు 10, సూర్య మేజర్ న్యూస్**

**ప్రత్యేక కథనం :**

పిల్లలు బడికి వెళ్లడానికి రెడీ అయినా క్షణంలోనే కడుపు నొప్పి అంటూ విలవిలలాడుతారు. కొందరు బడి తప్పించుకోవడానికి అనుకుంటారు. మరి కొందరు అకస్మాత్తుగా వచ్చిన నొప్పిని చూసి గాభరా పడుతారు. ఇది నులిపురుగుల నొప్పి కూడా అవుతుంది. పిల్లల ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండే తల్లిదండ్రులను ఇబ్బందికి గురిచేసే నులిపురుగులు తయారుకావడం ప్రధానంగా శుభ్రత పాటించకపోవడమే. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయి. రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే సమస్యగా ఉంటాయి. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రెండుసార్లు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ నెల సోమవారం ఆగస్టు 11 న మాత్రలు వేస్తారు. ఈ రోజు మాత్రలు వేసుకొనిన వారికి 18న మాక్అప్ డేగా తప్పని సరిగా నులి పురుగుల మాత్రల పంపిణీకి చేయనున్నారు. మంచిర్యాల జిల్లాలో లక్షా 18వేల 736 మందికి నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించే విధంగా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత



పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలి. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోంది. ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులి పురు గులు, కొంకి పురుగులు, కోరడా పురుగులు, బద్దె పేరు గులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

## వయస్సును బట్టి మాత్ర..

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పంపిణీ చేసే అల్బెండజోల్ మాత్రలను వయస్సును బట్టి వేసుకోవాల్సి ఉంటుంది. ఒకటి, రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను , 2-3 సంవత్సరాలలోపు పిల్లలకు 200 ఎంజీ అల్బెండజోల్ ఒక మాత్రను పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలి. ఆపైబడిన 3-19 సంవత్సరాల వయసు గల వారు 400 ఎంజీ అల్బెండజోల్ మాత్రను చప్పరించి లేదా నమిలి తీసుకోవాలి.

## వీరు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవద్దు.

అల్బెండజోల్ మాత్రను వేసుకునే వయసు ఉన్నప్పటికీ ఈ మాత్రకు క్యాన్సర్ మరియు లీవర్ కు సంబంధించిన రోగులు మాత్రం దూరం ఉండాలి. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవద్దు.

## పొట్టలో దర్జాగా పురుగులు..

అపరిశ్రుభతతో అనేక పురుగులు పిల్లల పొట్టలోకి చేరిపోతాయి. పిల్లలు తినే ఆహారం లోపల దర్జాగా తింటూ ఉంటాయి. ఈ పురుగులు పొట్టలోకి ఎలా వస్తాయంటే అపరిశ్రుభతతో నులిపరుగులు, ఇతర పురుగులు మన పొట్టల్లో వృద్ధి చెందుతాయి. పిల్లలు మట్టిలో ఆడుకొని వచ్చి అదే చేతితో తినుబండారం తినడం జరుగుతుంది. పిల్లలే కాదు పెద్దవాళ్లు కూడా కనిపిస్తుంటారు. మహిళలు బియ్యం ఎరుతూ మట్టిగడ్డలు తినే అలవాటు కూడా ఉంటుంది. చేలల్లో గరకలు, మట్టిని కూడా చప్పరిస్తుంటారు. దీంతో మట్టిలో పురుగుల గుడ్లు పొట్టలోకి వెళ్లిపోతుంటాయి. అంతేకాకుండా మలం మీద వాలిన ఈగలు తిరిగి ఆహారపదార్థాల మీద వాలడం వల్ల పురుగుల గుడ్లు ఆహారం మీద ఉండిపోతాయి. తాగునీటి పైపులైన్ల లో డ్రైనేజీ నీళ్లు కలవడం వల్ల కూడా ఈ గుడ్లు పొట్టలోకి చేరుతాయి. పెరిగిన గోళ్లు వాటిలో ఇరుక్కుపోయిన మట్టి వల్ల కూడా గుడ్లు పొట్టలోకి వెళ్లి వివిధ రకాల పురుగులు తయారవుతాయి. అంతేకాకుండా సరిగా ఉడకని మాంసం, కూరగాయలు వండుకొని తినడం వలన, పండ్లను పరిశుభ్రత చేసుకోకుండా తినడం వలన ముఖ్యంగా తినే ముందు తిన్న తర్వాత చేతులను పరిశుభ్రంగా కడుగుకోక పోవడమే కడుపులో నులి పురుగులు తయారవడానికి కారణం.

### అపోహలు వద్దు.. మాత్రలు వేసుకోవాలి
### - వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంకట్రావు పేట



నులి పురుగుల నివారణ కోసం పంపిణీ చేసే ఆల్బెండజోల్ మాత్రలు సంవత్సరం నుంచి 19 సంవత్సరాలలోపు వారందరూ తప్పనిసరిగా వేసుకోవాలి. మాత్రలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ప్రధానంగా రక్తహీనత, పిల్లల ఎదుగుదలపై నులి పురుగుల ప్రభావం చూపుతాయి. ఈ రోజు మాత్రలు పంపిణీ చేస్తున్నాం. ఆరోజు మాత్రలు తీసుకోని వారికి 18వ తేదిన మాత్రలు అందిస్తాం. మండలంలో 10854 మందికి మాత్రలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

---

## విద్యుత్ సమస్యలు
### పరిష్కరించాలంటూ రైతుల ధర్నా

కాగజ్నగర్ , ఆగస్టు 10 : సూర్య మేజర్ న్యూస్:

దహేగాం మండలంలోని ఐనం గ్రామ రైతులు కాగజ్ నగర్ విద్యుత్ కార్యాలయం ఎదుట ఆదివారం ధర్నాకు దిగారు. మా గ్రామంలో లో- ఓల్టేజి సమస్యలు ఉన్నాయని లో-ఓల్టేజి వలన పొలాలకు నీళ్లు అందక పోలాలు ఎండి పోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తూ ధర్నాకు దిగారు.కరెంటు లేక పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదనికరెంట్ స్థంబాల ఫ్యూ జులు పోతే



ఫ్యుజులు వేయటానికి లైన్ మెన్ డబ్బులు అడుగుతున్నాడని,తమ సమస్యలను పరిష్కరించే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని కాగజ్ నగర్ విద్యుత్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన ఐనం గ్రామ రైతులు.

---

## ఆపరేషన్ సింధూర్ విజయం అందరికి తెలియజేయాలి
## -బీజేపీ పట్టణ అధ్యక్షులు.

**మంచిర్యాల టౌన్,ఆగస్టు 10, సూర్య మేజర్ న్యూస్:**

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వెరవెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశానుసారం ఆదివారం పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన హార్ ఘర్ తిరంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమీర్ శెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి అన్నారు. స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు పాలాభిషేకం చేయాలి అని కోరారు. ఆపరేషన్ సింధూర్ విజయం గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలి అని తెలిపారు. జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరిలో నింపే విధంగా కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ నాయకులు మూదాం మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శులు మేరడికొండ శ్రీనివాస్,బింగి సత్యనారాయణ,రెడ్డి మల్ల అశోక్,శక్తి కేంద్రం,ఇన్చార్జులు,బూత్ అధ్యక్షులు, పాల్గొన్నారు.



---

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన చాత శాంత బాయికు
### భరోసా కల్పించిన మోహన్ రావు పటేల్

**కుబీర్,ఆగస్ట్ 10,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని చాత గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన శాంతాబాయిని ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్రావు పటేల్ మాట్లాడుతూ ఓ ప్రభుత్వ ఉద్యోగి ద్వారా ఈ విషయాన్ని తెలుసుకొని షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన శాంతాబాయిని పమర్శించడానికి రావడం జరిగింది నేను నా వంతు మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ తరపున వారం రోజుల్లో నూతన రంగుల రేకులతో ఇల్లు నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆమెకు కావలసిన నిత్యవసర సరుకులను అందివ్వడం జరిగింది . అదేవిధంగా కొంత నగదును తాత్కాలిక ఖర్చులకోసం ఇవ్వడం జరిగింది. ముధోల్ నియోజకవర్గంలో 5 జరగరాని సంఘటనలు జరిగినప్పుడు ఈ ట్రస్ట్ ఆదుకుంటుంది అని చెప్పారు. శాంతాబాయి మాట్లాడుతూ మా గ్రామంలో చాలా మంది రాజకీయ నాయకుల దగ్గర పెద్ద మనుషుల దగ్గర నా బాధను చెప్పాను కానీ ఎవరు పట్టించుకోలేదు ఈ విషయాన్ని తెలుసుకొని మోహన్ రావు పటేల్ స్వయంగా నా ఇంటికి వచ్చి నన్ను ఆదుకుంటూన్నందుకు అతనికి ప్రత్యేక ధన్యవాదాలు. రాజకీయ నాయకులు చాలామంది ఉంటారు కానీ ప్రజల కోసం పనిచేసే నాయకుడు మాత్రం మోహన్ రావు పటేల్ అనడం జరిగింది. తను హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సమయంలో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమై ఏ వస్తువు కూడా మిగలకుండా తను రోడ్డున పడాల్సిన అవసరం వచ్చిందని దాన్ని గుర్తించి మీరు ముందు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ముధోల్ మాజీ ఏంపిపీ బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల డెవలప్మెంట్ ప్రధాన కార్యదర్శి పాపిన్వార్ మనోజ్,రామకృష్ణ,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొనడం జరిగింది.

